**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

**ఫోన్ నెం : 9885315759**



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి: 03 సంచిక: 46 ఎడిటర్: చింతమనేని అనిల్ కుమార్ శనివారం జులై 05 2025 పేజీలు: 8 వెల: రూ. 3/-

Vijayawada, Visakhapatnam, Ongole, Chittoor, Kadapa, Tirupati kurnool, Nandyal, Hyderabad, Anantapur,


# వైసీపీలోకి ? రీ ఎంట్రీ



## అనుబంధమా... అవసరమా?

జగన్ 'గ్రీన్ సిగ్నల్'తో రీఎంట్రీకి మార్గం సుగమం?

వైసీపీలో విజయసాయిరెడ్డి పాత్రపై ఉత్కంఠ

ఆటుపోట్ల నడుమ కీలక నిర్ణయం

విజయసాయిరెడ్డి పార్టీకి ఎంత వరకు బలం?

జగన్ కోటరీకి సవాల్? రీఎంట్రీపై హాట్ డిబేట్!

తొలుత విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారనే ప్రచారం జోరుగా సాగింది, కానీ అది కార్యరూపం దాల్చలేదు. వైసీపీ హయాంలో జరిగిన కేసులకు సంబంధించి ఆయన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట వాంగ్మూలం ఇచ్చినప్పుడు, జగన్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ, విజయసాయిరెడ్డి జగన్‌పై ఎటువంటి విమర్శలు చేయకపోవడం గమనార్హం. ఇప్పుడు సీనియర్ నేతల అభిప్రాయాన్ని జగన్ అంగీకరించడంతో, విజయసాయిరెడ్డితో వైసీపీ కీలక నేతలు చర్చలు జరుపుతున్నారని సమాచారం. త్వరలోనే ఆయన తిరిగి పార్టీలోకి రావడం ఖాయమనే ప్రచారం వైసీపీ వర్గాల్లో బలంగా జరుగుతోంది. ఈ రీఎంట్రీ, వైసీపీలో ఎలాంటి కొత్త సమీకరణాలకు దారి తీస్తుంది, ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి మధ్య పవర్ పాలిటిక్స్‌లో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయనేది వేచి చూడాలి.

**నెల్లూరు, జూలై 4 పెన్ సత్తా**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మళ్ళీ ఒక ఆసక్తికరమైన మలుపు చోటు చేసుకోబోతోందా? వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నుంచి అనూహ్యంగా వైదొలిగిన సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి పార్టీలోకి అడుగుపెట్టబోతున్నారనే ఊహాగానాలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్నాయి. కేవలం ఊహాగానాలే కాదు, అందుకు అవసరమైన అంతర్గత చర్చలు ఇప్పటికే మొదలయ్యాయని, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సైతం సానుకూలంగా స్పందించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**కష్టకాలంలో కదలిక:**

***జగన్‌కు విజయసాయిరెడ్డి మళ్ళీ 'సై' అంటారా?***

తాజాగా, పార్టీలోని ఒక కీలక నేత జగన్‌ను కలిసి, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో పార్టీకి విజయసాయిరెడ్డి వంటి సమర్థవంతమైన నేత అవసరమని బలంగా వాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై జగన్ సానుకూలంగా స్పందించారని, తనకు ఎటువంటి అభ్యంతరం లేదని

మిగతా 2లో

కార్యకర్తల ఐక్యతే ....

# కాంగ్రెస్ పార్టీ విజయం

'జై బాపు, జై భీమ్, జై సంవిదాన్'' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలి

**ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

**వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లి, 15 లోక్‌సభ సీట్లు లక్ష్యం**

**"తెలంగాణ మోడల్'' ఆదర్శం : సీఎం రేవంత్ రెడ్డి**



జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంత్‌రెడ్డి, భట్టి అందరూ కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కేసీఆర్‌ను ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కితాబిచ్చారు.శుక్రవారం ఎల్బీ స్టేయంలో నిర్వహించిన సార్టీ సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు

## ప్రధానికి మరో అరుదైన గౌరవం

**'ట్రినిడాడ్ అండ్ టొబాగో'**

**అత్యున్నత పురస్కారం**

**అవార్డును అందుకున్న**

**తొలి విదేశీ నాయకుడిగా**

**నిలిచిన ప్రధాని మోదీ**

**ఇరు దేశాల మధ్య కీలక**

**ఒప్పందాలు**



## స్టాంప్ పేపర్ల మాయం

**గన్నవరం**

**సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లో**

**చోరీ**

**13,56,300**

**రూపాయల విలువైన**

**స్టాంప్ పేపర్లు**

**ఎత్తుకెళ్లిన దొంగలు**

**పోలీసుల దర్యాప్తు**



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ జరిగింది. వందల రూపాయలు విలువ చేసే స్టాంపు పేపర్లతో పాటుగా విలువైన ఇతర సామాగ్రిని దొంగలించారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ చోరీ జరిగింది

## ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలు

**లక్ష మంది మార్గదర్శకులు**

**సీఎం అధ్యక్షతన స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం**

**స్వర్ణాంధ్ర పీ4 లోగోను ఖరారు చేసిన సీఎం చంద్రబాబు**



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సచివాలయంలో స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జూమ్ ద్వారా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీల ఏర్పాటుకు నిర్ణయించారు. పీ-4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు.

# జనసేనలో అలజడి!

అధినేత "టచ్-మీ-నాట్" వ్యూహంపై ఎమ్మెల్యేల అసంతృప్తి!

ఏడాది గడిచినా ఎమ్మెల్యేలతో భేటీ కాని జనసేనాని

క్షేత్రస్థాయి సమస్యలు పట్టించుకోవట్లేదని ఆరోపణలు

టీడీపీతో విభేదాలు, అధికారుల నిర్లక్ష్యం ..గడ్డు పరిస్థితిలో జనసేన ఎమ్మెల్యేలు



**విజయవాడ, జూలై 4 పెన్ సత్తా:**

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచే తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా, ఆయన ఇంతవరకు తమ పార్టీ ఎమ్మెల్యేలతో ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడం గమనార్హం. పార్టీ ఆవిర్భావ సభలో వేదికపై కలవడం మినహా, అడపాదడపా కొందరిని వ్యక్తిగతంగా కలుస్తున్నారే తప్ప, సామూహిక సమావేశాలు పార్టీ ఇన్‌చార్జులతో నిర్వహించకపోవడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

2024 ఎన్నికల్లో జనసేన వంద శాతం విజయం సాధించి, పోటీ చేసిన 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లోనూ జయకేతనం ఎగురవేసింది. అయితే, విజయం తర్వాత ఎమ్మెల్యేలకు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయి. అనేక చోట్ల తెలుగుదేశం

మిగతా 2లో

# ఇండోసోల్‌కు భూములివ్వం

**కరేడులో రైతుల నిరసన**

**సారవంతమైన**

**భూమిలో పరిశ్రమ**

**ఏర్పాటుపై ఆగ్రహం**

**పరిశ్రమకు భూములు**

**ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం**



ఒకవైపు సుందర సముద్ర తీరం. మరోవైపు బంగారు పంటలు పండే నేల. అలాంటి నేలలో ఓ పరిశ్రమ స్థాపనకు ఏర్పాట్లు సాగుతున్నాయి. సారవంతమైన భూముల్ని లాక్కొని బతుకులు బుగ్గిపాలు చేస్తారా అంటూ గ్రామస్థులు నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. వైఎస్సార్సీపీ పాలనలో వచ్చిన ప్రతిపాదనను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుండటంపై స్థానికుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. వేల ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్లు వెలువడటంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజల్లో చాలా గందరగోళం నెలకొంది.

## సెప్టెంబరు నాటికి నైపుణ్య పోర్టల్‌ను సిద్ధం చేయాలి

**కొత్త వర్సిటీల ఏర్పాటుకు**

**త్వరితగతిన చర్యలు**

**ఆగస్టు 7 నుంచి అక్షర**

**ఆంధ్ర కార్యక్రమం**

**ఉన్నత విద్య, పాఠశాల**

**విద్యపై ఉన్నతాధికారులతో**

**మంత్రి నారా లోకేశ్ సమీక్ష**



RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily
శనివారం 05-07-2025

## ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గౌరవం దక్కింది. ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి, ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. శుక్రవారం పోర్ట్ ఆఫ్ స్పెయిలోని అధ్యక్ష భవనంలో జరిగి కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షురాలు క్రిస్టైన్ కార్లా కంగాలో చేతుల మీదుగా ది ఆర్డర్ ఆఫ్ ది రిపబ్లిక్ ఆఫ్ ట్రినిడాడ్ అండ్ టొబాగో పురస్కారాన్ని ప్రదానం చేశారు. అంతేకాకుండా ఈ అవార్డును అందుకున్న తొలి విదేశీ నాయకుడిగా ప్రధాని మోదీ నిలిచారు. అనంతరం పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందాలు కుదిరాయి. 140 కోట్ల మంది భారతీయుల తరఫున తాను ఈ పురస్కారాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రధాని మోదీ ఎక్స్?లో పోస్ట్? చేశారు. దేశ అత్యున్నత జాతీయ పురస్కారాన్ని అందజేసినందుకు ట్రినిడాడ్ అండ్ టొబాగో ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం ఇరుదేశాల మధ్య శాశ్వత స్నేహ సంబంధాలకు ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. 180 ఏళ్ల క్రితం నుంచి భారత్, ట్రినిడాడ్ అండ్ టొబాగో దేశాల మధ్య సంబంధాలు ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఇక్కడ స్థిరపడిన భారతీయులే అందుకు నిదర్శనమని అన్నారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ట్రినిడాడ్ అండ్ టోబాగో పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడారు. గ్లోబల్ సౌత్? పట్ల భారత్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. భారత్ అభివృద్ధిని ఇతరుల పట్ల బాధ్యతగా చూస్తుందని అన్నారు. ' ప్రపంచంలోనే వేగంగా అభ్రివృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థక వ్యవస్థ భారత్. మా అభివృద్ధినిన మేం బాధ్యతగా భావిస్తున్నాం. గ్లోబల్ సౌత్ ఎప్పటికీ మాకు ముఖ్యమే. ఏఐ టెక్నాలజీతో గ్లోబల్ సౌత్?లో అభివృద్ధికి సహకరించేందుకు భారత్? చర్యలు తీసుకుంటోంది. ఈ విషయంలో ట్రినిడాడ్ అండ్ టోబాగో భాగస్వామ్య దేశంగా ప్రధాన ప్రాధాన్యతను పొందుతుంది. మేం వ్యవసాయం, ఉద్యానవనం, ఆహార్ ప్రాసెసింగ్ రంగాల్లో మేం మా నైపుణ్యాన్ని పంచుకుంటాం. భారతీయ యంత్రాలు మీ వ్యవసాయం పరిశ్రమకు మద్దతు ఇస్తాయి' అని ప్రధాని మోదీ అన్నారు.

## ఆగస్టు 15 నాటికి

## 15 లక్షల బంగారు కుటుంబాలు

**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో సచివాలయంలో స్వర్ణాంధ్ర-పీ4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జూమ్ ద్వారా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీల ఏర్పాటుకు నిర్ణయించారు. పీ-4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చారు. కమిటీల్లో ఇన్చార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గం స్థాయి అధికారులు సభ్యులుగా ఉన్నారు. పీ-4 లోగోను సీఎం చంద్రబాబు ఖరారు చేశారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శకులను టార్గెట్ గుర్తించాలని సూచించారు. పీ-4 అమల్లో బాపట్ల జిల్లా నెంబర్-1 ఉంది. పీ-4 పథకం అమలుపై ప్రజల్లో ఉన్న సందేహాలను సీఎం దృష్టికి ఎమ్మెల్యేలు తెచ్చారు. పీ-4 వల్ల సంక్షేమ పథకాల్లో కోత ఉండదని, ఇది సంక్షేమానికి అదనమని స్పష్టం చేశారు. పీ-4 పథకంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. బంగారు కుటుంబాలకు సరైన సమయంలో సహకారం, నిరంతర గైడెన్స్ ఇవ్వడమనేది మార్గదర్శకులు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో 6-10వేల బంగారు కుటుంబాలు ఎంపిక కానున్నాయన్నారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పనిచేస్తూ 2029 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపాలని సీఎం సూచించారు.

## స్టాంప్ పేపర్లు మాయం




గన్నవరం: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోరీ జరిగింది. వందల రూపాయలు విలువ చేసే స్టాంపు పేపర్లతో పాటుగా విలువైన ఇతర సామాగ్రిని దొంగలించారు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గన్నవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు సిబ్బంది రాగా, అప్పటికే ప్రధాన ద్వారం గడి, బయటి గదిలోని బీరువా పగులగొట్టి కనిపించాయి. వంద రూపాయల విలువైన స్టాంపు పేపర్ల కట్టతోపాటు, సాధారణ స్టాంపులు, ఇతర సామగ్రి చోరీకి గురైనట్లు గుర్తించారు. ఎలాంటి ఆధారాలు దొరికేందుకు వీలు లేకుండా, వేలి ముద్రలు పడకుండా వేసుకున్న గ్లౌజులను సైతం నిందితులు అక్కడే పడేసి వెళ్లారు. 13,56,300 రూపాయల విలువైన స్టాంపు పేపర్లు చోరీ అయినట్లు జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసర్ గోపాలకృష్ణమూర్తి తెలిపారు. పోలీసులు క్లూస్ టీమ్? సాయంతో దర్యాప్తు చేస్తున్నారు.

## కార్యకర్తల ఐక్యతే పార్టీ విజయానికి కారణం

హైదరబాద్: జై బాపు, జై భీం, జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణం పార్టీ కార్యకర్తలేనని ప్రశంసించారు. రేవంత్‌రెడ్డి, భట్టి అందరూ కలిసికట్టుగా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కేసీఆర్‌ను ఓడించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని కితాబిచ్చారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ మోసం చేశారని ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేశామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పార్టీ నెరవేరుస్తోందని తెలిపారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని, బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలను గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ప్రభుత్వం తరపున ప్రచారకర్తలుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన పార్టీ సామాజిక న్యాయ విజయభేరీ సభలో ఆయన కీలక ప్రసంగం చేశారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగనున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలవబోతున్నాయని వివరించారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని, అందులో ఒక్క సీటు తక్కువ వచ్చినా తనదే బాధ్యత అని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 15 లోక్?సభ సీట్లు తప్పకుండా గెలుస్తామని సీఎం ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంతో పార్టీ నేతలు, కార్యకర్తలను ఉర్రూతలూగించారు. తమకు ఎదురులేదని భావించిన కల్వకుంట్ల గడీని బద్దలు కొట్టామని ఆనందించారు. ప్రతి గుండెను తడుతూ ప్రజాపాలన సాగిస్తున్నామని, ఇదే తరహా పాలన రాబోయే రోజుల్లోనూ సాగుతుందని వివరించారు. కాంగ్రెస్? పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని, తామంతా కొట్టుకుంటామని కలసి ఉండలేమని విపక్షాలు చేసిన ఆరోపణలను తప్పని నిరూపించామన్నారు. కాంగ్రెస్? నేతలు ఐకమత్యంతో పని చేస్తూ అపోహలను పటాపంచలు చేశారని నేతలకు దిశానిర్దేశం చేశారు. జనగణనతో పాటు కులగణన చేస్తామని, ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామన్నారు. ఈ సమయంలోనే కష్టాలు వచ్చాయని, ఒడిదొడుకులు వచ్చాయని, అయినా అన్నింటిని అధిగమించి ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు.

## ఇండోసోల్‌కు భూములివ్వం

ప్రకాశం: ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం కరేడులో షిరిడీ సాయి ఎలక్ట్రానిక్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇండోసోల్ సోలార్ పలకల పరిశ్రమ స్థాపించేందుకు సర్వం సిద్ధం చేస్తోంది. వైఎస్సార్సీపీ హయాంలో ఆ పార్టీకి అత్యంత సన్నిహితుడైన విశ్వేశ్వరరెడ్డికి చెందిన ఇండోసోల్ కంపెనీ పేరుతో రామాయపట్నం, కావలి మధ్యలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధమైంది. ప్రాథమిక కార్యకలాపాలన్నీ అప్పట్లో పూర్తయ్యాయి. ఇంతలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం పడిపోవడంతో ప్రతిపాదనల్లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ పరిశ్రమ ఏర్పాటు చేయాలనుకున్న ప్రాంతంలో బీపీసీఎల్ పరిశ్రమ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. దీంతో ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటును కరేడు వద్దకు మార్చారు. దీని కోసం కూటమి ప్రభుత్వం భూసేకరణకు సిద్ధమవుతోంది. దాదాపు 8,300 ఎకరాల భూములు కట్టబెట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అయితే భూములు ఇచ్చేందుకు రైతులు, స్థానికుల నుంచి తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తీరం వెంబడి ఉన్న అత్యంత సారవంతమైన భూములను ఇచ్చి రోడ్డున పడేందుకు సిద్ధంగా లేమని రైతులు తెగేసి చెబుతున్నారు. కరేడును ఆనుకొని దాదాపు 23 గ్రామాల్లో సుమారుగా 20 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జీవనం సాగిస్తున్న ఈ ప్రాంతంలో సోలార్ యూనిట్ వద్దని ఇటీవల జాతీయ రహదారిని రైతులు దిగ్బంధం చేశారు. అయినా సరే ఇవేవీ పట్టించుకోకుండా ప్రభుత్వం తన పని తాను చేసుకుంటూ పోతోంది. ఇప్పటికే 5 వేల ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. నీరు పుష్కలంగా దొరికే ఈ ప్రాంతాన్ని విడిచి మరోచోటకు వెళ్లేది లేదని స్థానికులు, మత్స్యకారులు స్పష్టం చేస్తున్నారు.

# సెప్టెంబరు నాటికి నైపుణ్య పోర్టల్‌ను సిద్ధం చేయాలి

ఉండవల్లి: నైపుణ్య పోర్టల్‌ను సెప్టెంబరు ఒకటి నాటికి సిద్ధం చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ఆదేశించారు. మూడు నెలలకోసారి నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఆగస్టు 7 నుంచి అక్షర ఆంధ్ర కార్యక్రమం చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఉండవల్లిలోని



నివాసంలో ఉన్నత, పాఠశాల, ఇంటర్మీడియట్ విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖలపై మంత్రి నారా లోకేశ్ సమీక్షలు నిర్వహించారు. నైపుణ్య పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత ఆటోమెటిక్‌గా రెజ్యూమ్ సిద్ధమయ్యేలా ఉండాలని, ఉద్యోగ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ విధానంలో నైపుణ్యం పోర్టల్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల పనితీరుపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనను మరింత సులభతరం చేసేలా ఆయా దేశాల రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరపాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ప్రతి ఏడాది ఐఐటీ, ఎన్ఐటీల్లో ప్రవేశాలకు ఇబ్బందులు తలెత్తకుండా భాష సబ్జెక్టు మార్కులను మిగతా సబ్జెక్టుల మార్కుల సగటుగా ఇవ్వాలని స్పష్టంచేశారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థులు ఇంటర్మీడియట్ లేదా వృత్తి విద్యా కోర్సుల్లో తప్పనిసరిగా ప్రవేశం పొందేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థులపై భారం తగ్గేలా సబ్జెక్టుల ఎంపిక విధానం: డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు ఆగస్టు నాటికి నియామక ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేశ్? వెల్లడించారు. హైస్కూల్ ప్లస్‌లో అధ్యాపకుల నియామకంపై చర్యలు తీసుకోవాలన్నారు. డిగ్రీలో విద్యార్థులపై భారం తగ్గేవిధంగా యూజీసీ నిబంధనలకు అనుగుణంగా కోర్సులు ఉండాలని తెలిపారు. విద్యార్థులతోపాటు కళాశాలలకు సైతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించాలని వివరించారు. కళాశాలల సీట్ల భర్తీలో విద్యార్థుల అంగీకారాన్ని, ఆధార్‌తో అనుసంధానించాలని సూచించారు. విద్యార్థులపై భారం తగ్గేలా డిగ్రీలో సబ్జెక్టుల ఎంపిక విధానం ఉండాలన్నారు.

## వైసీపీలోకి రీఎంట్రీ!

చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇది నిజమైతే, రాష్ట్ర రాజకీయాల్లో ఇది ఒక సంచలన పరిణామంగా మారడం ఖాయం.

అడిటర్ నుండి ఆపద్బాంధవుడి వరకు:

*విజయసాయిరెడ్డి వైసీపీ పయనం – మళ్ళీ మొదలవుతుందా?*

విజయసాయిరెడ్డికి వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబంతో సుదీర్ఘ అనుబంధం ఉంది. కేవలం కుటుంబ ఆడిటర్‌గా ప్రారంభమై, జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా మారారు. జగన్ పారిశ్రామిక వ్యవహారాలను చూసుకుంటూ, ఆయనకు కుడి భుజంగా నిలిచారు. జగన్‌పై నమోదైన అవినీతి కేసుల్లో నిందితుడిగా మారి, జగన్‌తో పాటు 16 నెలల పాటు జైలు జీవితం అనుభవించారు. ఆ కష్టకాలంలో ఇద్దరి మధ్య బంధం మరింత బలపడిందని అంటారు. వైసీపీ స్థాపన, దాని విస్తరణ, ఢిల్లీ పెద్దలతో సంబంధాలు నెలకొల్పడం, పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో విజయసాయిరెడ్డి కృషి వెలకట్టలేనిది. అయితే, 2024 ఎన్నికల ఫలితాల తర్వాత, అనూహ్యంగా పార్టీకి గుడ్‌బై చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయినప్పటికీ, ఎప్పుడూ జగన్‌పై వ్యతిరేక వ్యాఖ్యలు చేయకపోవడం గమనార్హం. వైసీపీ అధికారంలోకి రాకముందు, వచ్చాక కూడా విజయసాయిరెడ్డికి పార్టీలో అగ్ర ప్రాధాన్యత లభించింది. 2014లో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తొలి రాజ్యసభ పదవి ఆయన్నే వరించింది. కేంద్ర పెద్దలతో సన్నిహిత సంబంధాలతో, వైసీపీ ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేశారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆయన ప్రాధాన్యత మరింత పెరిగింది. పార్టీలో, ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారు. అయితే, అనూహ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర పెరగడం, విజయసాయిరెడ్డి ప్రాధాన్యత తగ్గడంతో అంతర్గత విభేదాలు తలెత్తాయనే ప్రచారం జరిగింది. ఒక దశలో పార్టీని వీడుతారన్న వదంతులు వచ్చినా, నెల్లూరు పార్లమెంట్ సీటు ఇచ్చి పార్టీ ఆయన్ను తిరిగి దగ్గర చేసుకుంది. దురదృష్టవశాత్తు, ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.

*వైసీపీలో మారనున్న పవర్ పాలిటిక్స్ సమీకరణాలు?*

ఎన్నికల ఫలితాల తర్వాత విజయసాయిరెడ్డికి పలు కేసులు ఎదురయ్యాయి. అదే సమయంలో, జగన్ చుట్టూ విజయసాయిరెడ్డికి వ్యతిరేకంగా ఒక కోటరీ బలంగా ఏర్పడింది. ఒకవైపు కేసులు, మరోవైపు పార్టీలో తగ్గిన ప్రాధాన్యత.. ఈ ఒత్తిడి తట్టుకోలేకనే ఆయన పార్టీకి గుడ్‌బై చెప్పారని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఏ పార్టీలో చేరనని, వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించినా, తరచూ రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ తనలోని రాజకీయ దాహం ఇంకా తగ్గలేదని సంకేతాలు పంపుతూ వచ్చారు.

## జనసేనలో అలజడి

జనసేన ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల అధికారులు వారి మాట వినడం లేదని, నియోజకవర్గాల్లోని నామినేటెడ్ పదవులను కూడా తమ ప్రమేయం లేకుండా టీడీపీ నేతలు భర్తీ చేసుకుంటున్నారని నేరుగానే ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమస్యలపై అధినేత పవన్ కళ్యాణ్ దృష్టి సారించి, చంద్రబాబుతో మాట్లాడి పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు.

"పార్టీ చీఫ్" బాధ్యతలను విస్మరించిన పవన్?

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నిత్యం తన పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతూ, వారికి కార్యక్రమాలు ఇస్తూ, క్షేత్రస్థాయిలో చురుగ్గా ఉండేలా చూస్తున్నారు. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం ఆ దిశగా అడుగులు వేయకపోవడాన్ని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు. తాను ఒక పార్టీ చీఫ్ అన్న విషయాన్ని మర్చిపోయి, ఎమ్మెల్యేలతో "టచ్-మీ-నాట్"గా వ్యవహరిస్తే క్షేత్రస్థాయి పరిస్థితులు ఎలా తెలుస్తాయని ప్రశ్నిస్తున్నారు. కేవలం కొందరు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌తోనే జనసేనాని ముందుకు వెళితే భవిష్యత్తులో రాజకీయంగా ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు.

మూడు గంటల సమయం లేదా? ఎమ్మెల్యేల ఆవేదన

"ఎమ్మెల్యేలతో కనీసం మూడు గంటల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడే తీరిక లేని పవన్ కళ్యాణ్ ఇక రాజకీయాలు ఏం చేస్తారు?" అని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తమ సమస్యలను ఎవరితో చెప్పుకోవాలో తెలియక ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని వారు కోరుతున్నారు. పవన్ కళ్యాణ్ ఈ అంతర్గత అసంతృప్తిని ఎలా పరిష్కరిస్తారు? జనసేన ఎమ్మెల్యేల సమస్యలను ఏ మేరకు పట్టించుకుంటారు? వేచి చూడాలి.

# జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వ యోచన

**అమరావతి జులై 04:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జర్నలిస్టులకు శుభవార్త చెప్పింది. తాజాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నేడు అధికారులతో సిఎం రెవెన్యూ శాఖ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పేదలకు ఇళ్లు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై చర్చించారు. దీనికోసం ముగ్గురు మంత్రులతో మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సిఎం పేర్కొన్నారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, పొంగూరు నారాయణతో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. త్వరలో ఈ మంత్రివర్గ ఉపసంఘం సమావేశ మై జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై విధివిధానాలను రూపొందించనుంది. వాటిని ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై ఓ నిర్ణయం తీసుకోనుంది. కాగా, ఈ సమీక్ష సమావేశం అనంతరం తర్వాత రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ పారదర్శకంగా భూముల రీ సర్వే జరుగుతుంది, హక్కులకు భంగం లేకుండా భూ సర్వే జరుగుతుంది, ఆగస్టు 15 న కొత్త పాస్ బుక్స్ ఇస్తాము. రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యలు 4 లక్షలు పైగా ఉన్నాయి.



అభ్యంతరం లేని భూముల పరిష్కారం జీవో 30 తో రెగ్యులైజెషన్ జరుగుతుంది. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లోనే క్రమబద్ధీకరణ పై నిర్ణయాలు ఉంటాయి. హౌసింగ్ ఫర్ ఆల్ అనే అంశం పై ప్రత్యేక దృష్టి పెట్టాం. రెండేళ్ల లోపు ఇంటి స్థలం, మూడేళ్ల లోపు ఇల్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. పేదలకు ఇళ్లు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలకు సంబంధించి మంత్రి వర్గ ఏర్పాటు చేయబోతున్నాం అని ఆయన వెల్లడించారు.

# వైసీపీ బెదిరింపులకు భయపడం:పవన్ కల్యాణ్



**ప్రకాశం పెన్ సత్తా 04:**

వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించు కోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండి పడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను నిర్లక్ష్యంగా వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజం చేశారని ధ్వజమెత్తారు. శుక్రవారం ప్రకాశం జిల్లా లోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ.1,290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని, తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరి పైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని హెచ్చరించారు. మళ్లీ అధికారం లోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి, తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తు చేశారు. సినిమా డైలాగులు నిజ జీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్ మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారన్నారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చామన్నారు. రౌడీలకు, గుండాలకు భయపడితే రాజకీయంగా ప్రజాసేవ చేయలేం అన్నారు. 2029 లో వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని, మీ అంతు చూస్తామని వాళ్ళు అంటూ బెదిరిస్తున్నారన్నారు. అసలు మీరు అధికారం లోకి రావాలి కదా?, మీకు ఐదేళ్లు పట్టం కడితే మీరు అన్ని రంగాల ప్రజలను భయభ్రాంతులను చేసారని, మరల మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం అన్నారు.

అయినా 11 సీట్లు వచ్చిన పార్టీ గా వైసీపీని గౌరవిస్తాం. చంద్రబాబు సారథ్యంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వంలో తప్పొప్పులు ఉంటే చెప్పండి, ఏమైనా తప్పులు ఉంటే మేము సరిదిద్దుకుంటాం. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.26 వేల కోట్లు జల్ జీవన్ మిషన్ పనులకి కేంద్రం ఇస్తామంటే, వాళ్ళు రూ.4 వేల కోట్లు ఖర్చు చేశారు. వైసీపీ ఖర్చు చేసిన రూ. 4 వేల కోట్లు కూడా వృథా అయ్యాయి. వైసీపీ ప్రభుత్వ తీరుతో ఏపీకి జల్ జీవన్ మిషన్ పనులకి నిధులు ఇవ్వమని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. నేను, సీఎం చంద్రబాబు కేంద్రంతో చర్చలు జరిపితే జల్ జీవన్ మిషన్ పనులకి మొదటి విడత నిధులు విడుదలయ్యాయి. స్వాతంత్ర్యం వచ్చాక ప్రకాశం జిల్లాలో తాగునీటి కోసం ఖర్చు చేస్తున్న అతి పెద్ద ప్రాజెక్ట్ ఇది. ఆంధ్రప్రదేశ్ నుంచి 21 ఎంపీలు గెలవడంతో కేంద్రానికి అది ఆక్సిజన్ అయ్యింది. అందువల్లే ఏపీ కి నిధులు వస్తున్నాయి. దేవదాయ శాఖ భూముల జోలికి వెళ్లకండి అని పవన్ కల్యాణ్ సూచించారు. దేవదాయ, అటవీ శాఖ, ఖాళీగా కనిపించిన భూముల పై జగన్ ప్రభుత్వ పెద్దలు వాలిపోయారు. గత ప్రభుత్వంలో ఆక్రమణకి గురైన భూముల పై మా ప్రభుత్వం దృష్టి సారించింది. దేవాలయ భూములకు రక్షణ కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంది. వలసలు లేని ప్రకాశం జిల్లాని నేను కోరుకుంటున్నా. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు ఒకరికొకరు గౌరవించుకోవాలి. గత ప్రభుత్వంలో చంద్రబాబుని జైల్లో పెడితే కొంతమంది జనసేన నాయకులు ఏదో మాట్లాడారు, తెలుగుదేశం బలమైన పార్టీ అని జనసేన నాయకులకు చెప్పా. కూటమి అంటే పిడికిలి, ఏ వేలు లేకపోయినా ఏమీ చేయలేం, ఏకలవ్యుడు పరిస్థితి అవుతుంది. 15 సంవత్సరాలు అధికారంలో నిలబెడితే రాష్ట్రం నిలబడి అభివృద్ధి చెందుతుంది అని పవన్ అన్నారు. నా పార్టీ, కూటమి సంక్షేమం కంటే ప్రజల సంక్షేమమే నాకు ముఖ్యం అన్నారు పవన్. అధికారం నుంచి వెళ్లిపోయిన గత పాలకులు రెచ్చగొట్టాలని చూస్తున్నారు, వారి మాటలకు రెచ్చిపోవద్దు అని పవన్ కల్యాణ్ కోరారు.

# ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు వినియోగించుకోవాలి

## రైతులకు మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు సూచన

## గోడ పత్రికను ఆవిష్కరించిన మంత్రి

**నిమ్మాడ జులై 04:**

ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో పథకానికి సంబంధించిన గోడ పత్రికను శుక్రవారం మంత్రి అచ్చెన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, తుఫాను, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల కారణం వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించేందుకు ఈ పంట బీమా పథకం ఉపయోగ పడుతుందన్నారు. రైతుకు తలెత్తిన నష్టాన్ని అంచనా వేసి సాగు చేసిన రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తింపజేసి పరిహారం అందించనున్నట్టు తెలిపారు. . ప్రధానంగా వరి.(ధాన్యం), మొక్క జొన్న (మక్కా), నువ్వులు, ప్రత్తి పంట రైతులకు లాభం చేకూరుతుందన్నారు. ఈ పథకం కింద రైతులకు సహజ ఉత్పత్తుల నుండి రక్షణ కల్పించేందుకు రైతులకు ఆర్థిక భరోసా అందివ్వనున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ప్రీమియం చెల్లించి అధిక భీమా రక్షణ పొందవచ్చునని సూచించారు.




రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించినా కొన్నిసార్లు వాతావరణంలో వచ్చే మార్పుల వల్లగాని, ప్రకృతి వైపరీత్యాల వల్లగాని పంటలు చేతికందని పరిస్థితి నెలకొంటోంది. ఇలాంటి సమయంలో పంటలకు బీమా ఉంటే నష్టపోయిన మొత్తానికి బీమాసంస్థ నుంచి ఆర్థిక సాయం అందుతుంది. ఇందులో భాగంగానే రైతులు నష్టపోకుండా ఉండటానికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తోంది. పంట నష్టం జరిగిందని తెలియగానే బీమా మొత్తంలో 25 శాతం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. వరద వంటి విపత్తులకు కూడా బీమా వర్తిస్తుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు గోవిందరావు, జగన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు వాహనాలు తనిఖీ

**చోడవరం పెన్ సత్తా జూలై4:**

స్థానిక పాత బస్టాండ్ వద్ద పోలీసులు శుక్రవారం వాహనాలు తనిఖీ చేశారు. చోడవరం ఎస్సై బి.నాగ కార్తీక్ తన సిబ్బందితో పెట్రోల్ బంకు ఎదురుగా అటు ఇటు వస్తున్న వాహనాలు తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. రికార్డులు సరిగా లేని వాటికి, నిబంధనలు పాటించిన వారికి ఫైన్ విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు.




## సిఎం అభ్యర్థిగా దళపతి విజయ్



చెన్నై : తమిళనాడులో హీరో దళపతి విజయ్ గతేడాది రాజకీయ రంగ ప్రవేశం చేసిన సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ స్థాపించిన పార్టీ తమిళగ వెట్రి కళగం (టివికె) ఓ కీలక ప్రకటన చేసింది. ఈ ఎన్నికల్లో తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా విజయ్ ను ఎన్నుకున్నట్లు తాజాగా ఆ పార్టీ ప్రకటించింది. ఇక ఈ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోబోమని విజయ్ గతంలోనే స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజలు మద్దతు కూడగట్టేందుకు ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకూ విజయ్ రాష్ట్రవ్యాప్త పర్యటన చేస్తున్నట్టు తెలుస్తోంది.

## బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను చేతులు కట్టేసి.. ఢాకా తరలింపు

**అహ్మదాబాద్ :**




సుమారు 250 మంది బంగ్లాదేశ్ అక్రమ వలసదారులను గుజరాత్ పోలీసులు గుర్తించి అదుపు లోకి తీసుకున్నారు. పెహల్గామ్ దాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం అక్రమ చొరబాటు దారులను గుర్తించడానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. అక్కడ స్థానిక అధికారులతో కలిసి గుజరాత్ లోని అహ్మదాబాద్, సూరత్, వడోదర, రాజ్‌కోట్‌తో పాటు పలు నగరాల్లో బంగ్లాదేశ్ జాతీయులు వేల సంఖ్యలో అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించి వారిని అదుపు లోకి తీసుకున్నారు. వీరిలో చాలా మంది నకిలీ ఆధార్, పాన్ కార్డులు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఈ బంగ్లాదేశీయులందరినీ వారి స్వదేశానికి తరలించేందుకు అధికారులు ప్రయత్నించారు. జూలై 3 న సుమారు 250 మంది అక్రమ వలసదారుల చేతులను తాళ్లతో కట్టేసి ప్రత్యేక విమానంలో ఢాకా తరలించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల చేతులను తాళ్లతో కట్టి విమానం ఎక్కించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇటీవలే అమెరికాలో సరైన ప్రతాలు లేని కారణంగా భారతీయుల్ని ట్రంప్ ప్రభుత్వం చేతులు, కాళ్లు కట్టేసి ప్రత్యేక విమానంలో తరలించింది. బంగ్లాదేశీయుల ఘటన కూడా ట్రంప్ భారతీయుల్ని పంపిన ఘటననే తలపించింది.

## అల్లు అరవింద్ ని విచారించిన ఈడి

**హైదరాబాద్, జులై 04:**




ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు (ఈడి) ప్రశ్నించారు. రామకృష్ణ ఎలక్ట్రానిక్ బ్యాంక్ స్కామ్ లో అరవింద్ ను మూడు గంటలపాటు విచారించి స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. 2018-2019 లో జరిగిన బ్యాంక్ స్కామ్ లో ఈడీ విచారణను కొనసాగిస్తోంది. ఇందులో మనీ లాండరింగ్ కోణం ఉందని భావించిన ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణను చేపట్టింది. గతంలో బ్యాంక్ కు సంబంధించి అవకతవకలు జరిగాయన్న అభియోగాల పై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతోంది ఈడీ. ఇప్పటికే అల్లు అరవింద్ ను విచారించిన అధికారులు. బ్యాంక్ లావాదేవీలు, ఆస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే వారం మరోసారి విచారణకు రావాలని నిర్మాతను ఈడీ అధికారులు ఆదేశించారు. 2024 లో హైదరాబాద్, కర్నూలు, ఘజియాబాద్ లోని వివిధ ప్రదేశాలలో సోదాలు చేసిన ఈడీ రూ.1.45 కోట్లను సీజ్ చేసింది. నిందితులు రూ.101.48 కోట్ల రుణ నిధులను మోసపూరితంగా మళ్లించారన్న ఆరోపణలకు సంబంధించి ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఇందులో అకౌంట్ హోల్డర్స్‌గా ఉన్న వారి స్టేట్ మెంట్లను రికార్డు చేస్తున్నారు. ప్రధానంగా బ్యాంక్ యాజమాన్యం ఎలాంటి నిబంధనలు పాటించకుండా, ఆర్‌బీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ.100 కోట్లకు పైగా నిధులు దుర్వినియోగం చేశారనే అభియోగాల పై ఈడీ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

# నూకాంబికను దర్శించుకున్న మాధవ్ దంపతులు

అనకాపల్లి పెన్ సత్తా జులై 04:



ఉత్తరాంధ్ర ఇలవేల్పు, గవరపాలేంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎస్ మాధవ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు తీర్థ ప్రసాదం, అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) అందజేశారు. ముందుగా మాధవ్ దంపతులకు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో పాలకవర్గ సభ్యులు, దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లాసహాయ కమిషనర్, ఆలయ ఈవో కేఎల్ సుధారాణి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పొన్నగంటి అప్పారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ గజమాలతో మాధవ దంపతులను సత్కరించారు. ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, ఎర్రవరపు లక్ష్మి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అగ్గిమర్రిచెట్టు వద్ద కొలువైన సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథ స్వామివారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వీఎస్ మాధవ్. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పాలకవర్గ సభ్యులు ఆయన్ని ఘనంగా సత్కరించారు.

# కౌలు గుర్తింపు కార్డుల పై శిక్షణా కార్యక్రమం

అనకాపల్లి పెన్ సత్తా జులై 04:

మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో కౌలు రైతులు గుర్తింపు కార్డులు గురించి వ్యవసాయ గ్రామ సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు కౌలు గుర్తింపు కార్డుల పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఏ) సిహెచ్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కౌలు (సీసీఆర్సి) కార్డులను, కౌలుకు వ్యవసాయం చేస్తున్న ప్రతి ఒక్క రైతు కూడా కౌలు గుర్తింపు కార్డు పొందాలని, దీనివలన వ్యవసాయ శాఖ ద్వారా రాయితీలు, పథకాలు అదే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా విత్తనాలు, ఎరువులు తీసుకోవాలన్న, ధాన్యం కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మాలన్న కౌలు గుర్తింపు కార్డులు అవసరమని అన్నారు. అదేవిధంగా కౌలు గుర్తింపు కార్డులు ఉన్న రైతులు ఒక గ్రూపుగా ఏర్పడి బ్యాంకు ద్వారా లోను కూడా పొందవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) పి. రంగాచారి మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు కలిసి కౌలు గుర్తింపు కార్డులు, ఖరీఫ్ -2025 ఈ పంట నమూనా కూడా మీకు ఇచ్చిన గ్రామాల్లో పూర్తి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి మాట్లాడుతూ మన అనకాపల్లి మండలం గాను 2025 సంవత్సరం గాను 245 టార్గెట్ ఉన్నాయని, ఈ యొక్క టార్గెట్ మన గ్రామ రెవెన్యూ అధికారులు (వీఆర్వో) గ్రామ వ్యవసాయ సహాయకులు (వి ఏ ఏ) కలిసి మీకు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం పి. రామకృష్ణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు మండల గ్రామ రెవెన్యూ అధికారులు, మండల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.




# పాక్ మద్దతుగా భారత్ పై ఆయుధాలు ప్రయోగించిన చైనా

న్యూ ఢిల్లీ, జులై 04:




భారత డిప్యూటీ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్ కు చైనా, టర్కీలు మద్దతుగా నిలిచాయన్నారు. శుక్రవారం న్యూ దిల్లీ లో ఫిక్కీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ ఏజ్ మిలటరీ టెక్నాలజీస్ అనే అంశం పై లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ నిర్వహించిన సమయంలో పాకిస్థాన్ ను చైనా ఎప్పటి కప్పుడు సమాయత్తం చేసిందన్నారు. భారత్ కు ఒక సరిహద్దు, ఇద్దరు శుత్రువులు ఉన్నారన్నారు, కానీ నిజానికి ముగ్గురు శత్రువులు అని ఆయన వివరించారు. అందులో పాకిస్థాన్ ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. పాకిస్థాన్ కు చైనా అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందన్నారు. పాకిస్థాన్ మిలటరీ వినియోగిస్తున్న హార్డ్ వేర్ లో 81 శాతం చైనాకు చెందినవేనని ఈ సందర్భంగా ఆయన సోదాహరణగా వివరించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నడుమ భారత్ పై పాక్ నిర్వహించిన దాడుల్లో చైనా తన ఆయుధాలను పరీక్షించుకుందని చెప్పారు. అదే సమయంలో పాకిస్థాన్ కు టర్కీ సైతం అదే తరహాలో సహాయం చేసిందన్నారు. ఈ యుద్ధంలో టర్కీ పైలట్లు నేరుగా పాల్గొన్నారని వివరించారు. పాక్, చైనాను ఎదుర్కోవడానికి బలమైన వాయు రక్షణ వ్యవస్థ ఉండాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలను గుర్తించి, వాటిని ధ్వంసం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారత సైనిక బలగాలను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. అలాగే ఈ ఆపరేషన్ సిందూర్ వల్ల కొన్ని పాఠాలను సైతం నేర్చుకున్నామని చెప్పారు. మానవ మేధస్సుతో పాటు సాంకేతిక ద్వారా లెక్కలేనంత సమాచారాన్ని సేకరించి, ఈ దాడులు నిర్వహించామని లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ వివరించారు. గతంలో మాత్రం ఇలా సమాచారాన్ని సేకరించడంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్న మాట మాత్రం వాస్తవమన్నారు. అయితే పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 21 లక్ష్యాలను గుర్తించి, వాటిలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. అందుకు చివరి రోజు, చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. త్రివిధ దళాలు ఐక్యత కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. ఏప్రిల్ 22 వ తేదీన జమ్మూ కశ్మీర్ లోని పహల్గంలో పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ లష్కరే తోయిబాకు చెందిన ది రిసిస్టెన్స్ ఫ్రెంట్ ప్రకటించింది. దీంతో ఈ ఘటనకు కర్త, కర్మ, క్రియ అంతా పాకిస్థాన్ అని భారత్ నమ్మింది. దీంతో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో పాక్ సైతం భారత్ కు వ్యతిరేకంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఇక పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఆ క్రమంలో తొమ్మిది స్థావరాలను ధ్వంసం చేసి 100 మందికి పైగా ఉగ్రవాదులును హతమార్చిన సంగతి తెలిసిందే.

# 12 గంటల్లో 1,113 మందితో శృంగారం చేసి రికార్డ్



ఇంటర్నెట్ డెస్క్ : రికార్డ్ లు నెలకొల్పడానికి మనిషి మనిషికి ఒక కొత్త ఆలోచనలు చేస్తారు, కొందరు ఐతే తమ వికృత చేష్టలతో వినూత్న ఆలోచనలు కూడా చేస్తారు. సాధారణంగా చాలామంది ఆటల్లో రికార్డులు నమోదు చేస్తారు. కానీ ఈ హాలీవుడ్ అమ్మడు మాత్రం శృంగారంలో రికార్డు నెలకొల్పింది. అది కూడా కేవలం 12 గంటల్లో 1,113 మందితో శృంగారంలో పాల్గొని ప్రపంచ రికార్డు సాధించింది. ఈ విషయాన్ని తన ఇన్ స్టా ఖాతా వేదికగా పోస్టు చేసింది. ఈ ఘనతను సాధించానని తెలియజేసేందుకు తనకు సంతోషంగా ఉందని పేర్కొంది ఈ భామ. ఓన్లీ ఫ్యాన్స్ స్టార్ లిల్లీ ఫిలిప్స్(23) ప్రపంచ రికార్డు నెలకొల్పింది. కేవలం 12 గంటల్లో 1,113 మందితో శృంగారం జరిపింది. దీంతో ఆమె ప్రపంచ రికార్డు సాధించింది. ఈ విషయాన్ని తన ఇన్ స్టా ఖాతాలో షేర్ చేసిన వీడియోలో పేర్కొంది. తాను 12 గంటల్లో 1,113 మంది పురుషులతో శృంగారంలో పాల్గొన్నానని చెప్పింది. ప్రపంచ రికార్డు నెలకొల్పినందుకు సంతోషంగా ఉన్నట్లు వీడియో పోస్టు చేసింది. గతంలో అడల్ట్ స్టార్ గా, ఓన్లీ ఫ్యాన్స్ మోడల్ గా గుర్తింపు తెచ్చుకున్న బొన్నీ బ్లూ 12 గంటల వ్యవధి లోనే 1,057 మంది పురుషులతో శృంగారం జరిపింది. అయితే ఆమెను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని బొన్నీ బ్లూ సోదరి తన ఇన్ స్టా ఖాతాలో పోస్టు చేసింది. అరెస్టుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు. ఈ క్రమంలో తాజాగా ఆమె రికార్డును లిల్లీ ఫిలిప్స్ బద్దలు కొట్టింది. ఈమె కేవలం 12 గంటల్లో 1,113 మందితో శృంగారం జరిపింది. దీంతో ప్రపంచ రికార్డు నెలకొల్పినట్లు ఫిలిప్స్ ప్రకటించింది, ఈ రికార్డ్ కి ధ్రువీకరణ ఆమె పోస్ట్ మాత్రమే పెట్టింది.

# ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవడానికి పీ 4 అద్భుతమైన వేదిక

## పేదరికం పై యుద్ధం చేయాలి, చరిత్ర సృష్టించాలి.

## బంగారు కుటుంబాలకు సంక్షేమంలో కోత ఉండదు.

అనకాపల్లి, పెన్ సత్తా, జులై 4:

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న పీ 4 విధానం పై కీలక అడుగులు పడ్డాయి. స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ తొలి జనరల్ బాడీ సమావేశం శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగింది. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ జనరల్ బాడీ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పీ-4 పథకం సమర్థవంతంగా అమలుకు రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడ్వైజరీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే జిల్లా, నియోజకవర్గం స్థాయిలో పీ 4 ఛాప్టర్లు ఏర్పాటుకు జనరల్ బాడీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆయా కమిటీల్లో స్వర్ణాంధ్ర పీ 4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సహా ఇన్చార్జ్ మంత్రులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. పీ 4 స్ఫూర్తిని చాటేలా రూపొందించిన లోగోను ముఖ్యమంత్రి ఖరారు చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. పీ 4 స్ఫూర్తిని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లండి ముఖ్యమంత్రి. పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ 4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పీ 4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ 4 విధానం అమలు చేస్తున్నాం. గతంలో జన్మభూమి అని పిలుపు ఇస్తే మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు పీ 4 అంటున్నాం మంచి స్పందన వస్తోందన్నారు. ఆగస్టు 15 వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలన్నారు. ఇక పీ 4 బంగారు కుటుంబాలకు చేయూతనిచ్చే మార్గదర్శులు పాత్ర పై మరింత క్లారిటీకి రావాలి, బంగారు కుటుంబాలు అన్ని అంశాల్లో సాధికారత సాధించేలా, వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేలా మార్గదర్శులు గైడ్ చేస్తూ ఉండాలన్నారు. అవసరమైన సమయంలో సాయంతో పాటు నిరంతర మార్గనిర్దేశనం చేసేలా మార్గదర్శులు ఉండాలి.




కొందరు మార్గదర్శులు ఒక్కసారి ఆర్థిక సాయం చేస్తే సరిపోతుందేమోనని భావిస్తున్నారు. ఇలాంటి వారి సాయాన్ని పీ 4 వేదికగా పేదలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమే. కానీ దత్తత తీసుకున్న పేద కుటుంబాలకు నిరంతరం గైడెన్స్ ఇచ్చే మార్గదర్శులను గుర్తించండి. వివిధ నియోజకవర్గాల పరిధిలో ఉండే ఎన్ఆర్ఐలు, వివిధ పరిశ్రమలు, ధనవంతులు ఎవరో గమనించాలి. వివిధ రూపాల్లో పేదలకు సేవలు అందించే వారిని గుర్తించండి. ఇలాంటి వారిని పీ4 వేదిక మీదకు తీసుకురావాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. సంకల్పం తీసుకుందాం పేదరికం లేని సమాజం స్థాపిద్దాం అన్నారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా పని చేయాలి. పీ 4 విధానం ద్వారా రాష్ట్రంలో 2029 నాటికి పేదరికాన్ని రూపుమాపాలి. ఇలా చేయాలంటే మామూలు విషయం కాదు. పేదరికం పై యుద్ధం చేయాలి, అప్పుడే చరిత్ర సృష్టించగలం, దీనికి సంకల్పం తీసుకోవాలి. సంకల్పం తీసుకుంటే ఎంతటి అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయవచ్చు, మారుతున్న పరిణామాలను గమనించాలి, ఒకప్పుడు పీపీపీ మోడల్ అన్నాం, ఇప్పుడు వీజీఎఫ్ అనే కొత్త విధానం వచ్చింది, వీటిని అందిపుచ్చుకుంటే రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదే విధంగా గతంలో జన్మభూమి ద్వారా సమాజానికి సేవ చేయాలనే విధానాన్ని అందిపుచ్చుకున్నాం. గ్రామాల్లో, పట్టణాల్లో పెద్ద ఎత్తున ఆస్తులను సృష్టించుకున్నాం. ఇప్పుడు పీ4 విధానం ద్వారా పేదలకు సాయం చేస్తూ.. ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన టాప్ 10 శాతం మంది, అట్టడుగున పేదరికంలో ఉన్న 20 శాతం మందితో అనుసంధానం చేసే విధానమిది. సమాజం లోని వనరులను ఉపయోగించి పైకి ఎదిగిన వారు, ఇప్పుడు గివ్ బ్యాక్ పాలసీ పై ఫోకస్ పెడుతున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్, వేదాంత, జీఎమ్మార్ వంటి సంస్థలే దీనికి ఉదాహరణ అని చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో ఎంపీ డాక్టర్ సీ ఎం రమేష్, కలెక్టర్ విజయ క్రిష్ణన్, యలమంచిలి, మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, సుందరపు విజయ్ కుమార్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవిందా సత్యనారాయణ, మళ్ళ సురేంద్ర, ప్రగఢ నాగేశ్వరావు, పి వి జి కుమార్, బత్తుల తాతయ్య, డి అర్యో వై. సత్యనారాయణ రావు, జిల్లా అదనపు ఎస్పీ అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామ రావు, జిల్లా ఎక్సయిజ్ శాఖ అధికారి వి. సుదీర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి:ఎంపీ పుట్టా

**అమరావతి పెన్ సత్తా:**

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధి లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. రాజధాని అమరావతి సచివాలయం బ్లాక్ నంబరు-1లో శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వయంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు.

నాయి బ్రాహ్మణల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించండి.

పశ్చిమ గోదావరి జిల్లా లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ద్వారక తిరుమలలో నాయి బ్రాహ్మణల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, నాయి బ్రాహ్మణ విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు ఎంపీ విధులు కేటాయిస్తామని తాను హామీ ఇచ్చానని, ద్వారక తిరుమల గ్రామ పరిధిలో సర్వే నెం.47లో ఎంపిక చేసిన 0.63 ఎకరాల కొండ పోరంబోకు భూమిని జీవో నంబరు 571 నిబంధనలను మినహాయిస్తు కేటాయించాలని ఎంపీ విన్నవించారు. మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి విజ్ఞప్తి. పోలవరం నియోజకవర్గం పర్యటన సందర్భంగా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో తరచూ కరెంట్ పోతుందని, ప్రత్యామ్నాయ సరఫరా లేదని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని, కూనవరం నుంచి వేలేరుపాడు వరకు గోదావరి నదిని దాటి 12 కి.మీ. 33 కె.వి లైన్ వేయడానికి రూ.4 కోట్లు ఖర్చు అవుతుందని, వేయడం ఖర్చుతో కూడుకుందని, ప్రస్తుతం మొత్తం 7 సబ్ స్టేషన్లు ఒకే ఫీడర్ మీద చాలా పొడవుగా ఉండటంతో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వర్షాకాలంలో లైన్ నీటిలో మునిగిపోతుందని, ప్రత్యామ్నాయంగా కూనవరం వద్ద ఉన్న ఫీడర్‌లో లోడ్ తక్కువగా ఉందని, అక్కడి నుంచి కొత్త లైన్ వేయడం వల్ల సమస్య పరిష్కారానికి అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. మంత్రివర్గ సమావేశంలో చర్చించి ప్రభుత్వ రంగ చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని విన్నపం. ఏలూరు జిల్లా పెదవేగి మండలంలో ఉన్న పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రైవేటీకరణ ప్రతిపాదనపై రైతులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం



చేస్తున్నారని, ఈ యూనిట్ పై ఆధారపడి 10 వేల మంది పామాయిల్ రైతుల జీవనం సాగిస్తున్నారని, రైతుల విజ్ఞప్తిని పరిగణలో తీసుకుంటూ యూనిట్‌ను ఆధునీకరించి ప్రభుత్వ యాజమాన్యంలో కొనసాగించాలని ఎంపీ కోరారు. దీనికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. పొగాకు రైతులను ఆదుకోవాలని వినతి.

ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సాగుచేసే పొగాకుకు విదేశాల్లో మంచి డిమాండ్ ఉన్నందున ఈ ఏడాది ప్రభుత్వం 48 మిలియన్ కిలోలకు మాత్రమే అనుమతిచ్చిందని, రైతుల విజ్ఞప్తి మేరకు 58.25 మిలియన్ కిలోల పొగాకు పంటకు అనుమతి ఇవ్వాలని, గతేడాది రూ.411 ఉండగా, ఇప్పుడు రూ.220 కి పడిపోయిందని, తక్కువ గ్రేడ్ పొగాకు ప్రభుత్వం కొనుగోలు చేయడంతో పాటు బోర్డులో ఖాళీగా ఉన్న ఉద్యోగుల పోస్టులను భర్తీ చేయాలని, ఒక్క ఎకరానికి రూ.3 లక్షల ఖర్చు అవుతున్నందున కనీసం కిలోకు రూ.350/- మద్దతు ధర చెల్లించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. ప్రస్తుత ఏడాదికి అనుమతించిన మేరకే రైతుల సాగు చేయాలని, వచ్చే ఏడాది నుంచి పెంపు విషయాన్ని పరిగణలోకి తీసుకుంటూ రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలత వ్యక్తం చేశారు. కాలం గుణంగా వచ్చే మార్పుల హెచ్చుతగ్గులను పరిగణ లోకి తీసుకుంటూ 10 శాతం పెంపునకు ఉన్న అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతులకు భరోసా ఇచ్చారు.

# అల్లూరి పార్క్ అభివృద్ధికి ఎం.పీ నిధులు నుండి రూ. 30 లక్షలు

**అనకాపల్లి పెన్ సత్తా జులై 04:**

జిల్లా గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో గ్రామంలో అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రి కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ అప్పల నాయుడు తో కలసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, పార్లమెంట్ సి.ఎం రమేష్ పాల్గొన్నారు. కృష్ణదేవిపేట లో ఉన్న అల్లూరి పార్క్ లో అల్లూరి స్మారక మందిరం వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో సి.ఎం రమేష్ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు చేసిన సాయుధ పోరాటం, భారత స్వాతంత్ర్య చరిత్రలో అద్భుతమైన అధ్యాయం అని, ఆయన జయంతి తెలుగు ప్రజలకే కాకుండా దేశం మొత్తం గర్వపడే రోజన్నారు. బ్రిటిష్ అధికారుల దమన, దౌర్జన్య విధానాలను ఎదిరిస్తూ, గిరిజనుల హక్కులను కాపాడేందుకు తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అల్లూరి సీతా రామరాజు అని పేర్కొన్నారు. ఎంపీ నిధులు నుండి 30 లక్షల రూపాయలు అల్లూరి స్మారక స్థలానికి, పార్క్ అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కి ప్రత్యేకంగా లేఖ రాసి నిధులు మంజూరు కొరకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్క్ అభివృద్ధి కొరకు, శాశ్వత కట్టడాలు కొరకు మరిన్ని నిధులు వివిధ కంపెనీలు ప్రతినిధులు నుండి తీసుకోచ్చేందుకు కృషి చేస్తామని తెలియజేసారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి వలన అల్లూరి స్మృతివనం అభివృద్ధి చెందుతుంది ఇందుకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. అల్లూరి జయంతి రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వమునకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. ఈ



కార్యక్రమంలో కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గర్ల్స్ హైస్కూల్లో అభినందన సభ

**చోడవరం పెన్ సత్తా జూలై4:**

స్థానిక కొత్తూరు జంక్షన్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో (గర్ల్స్ హైస్కూల్) శుక్రవారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. గర్ల్స్ హైస్కూల్ నుండి 10 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఒకరు నాన్ టీచింగ్ స్టాఫ్ ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా కొత్తగా 13 మంది ఉపాధ్యాయులు, ఒకరు నాన్ టీచింగ్ స్టాఫ్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఐవి రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా గర్ల్స్ హైస్కూల్ చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు హాజరయ్యారు. చోడవరం నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులు అమ్మాజీ, కళ్యాణి, సూర్య కుమారి, గోవింద, రాధా, శ్రీదేవి, నఫీసా, సంధ్య, సునీత, మల్లేశ్వరి, పుష్ప లను ఘనంగా సత్కరించి వారి సేవలను చైర్మన్ గుమ్మాల సత్య సత్తిబాబు కొనియాడారు. ఏడాది 11 మంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని, విద్యార్థులను అంత మంచిగా



తీర్చిదిద్దారని తెలిపి చైర్మన్ గుమ్మాల సత్తిబాబు, హెచ్ఎం ఐవి రామిరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి కేఎం నాయుడు, పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంగవీటి మోహన రంగా 78 వ జయంతి

**బాపట్ల, పెన్ సత్తా, జూలై 4 :-**

వంగవీటి మోహన రంగా 78 వ జయంతి వేడుకలు శుక్రవారం బాపట్ల పట్టణం భీమావారిపాలెంలో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహం వద్ద ఘనంగా జరిగాయి.వంగవీటి మోహన రంగా విగ్రహానికి కాపు సేవా సంఘం నాయకులు, జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ నాయకులు విన్నకోట సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విన్నకోట సురేష్ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ఒక శక్తి అని అన్నారు.ఆయన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు.పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆయన ఆదర్శంగా నిలబడ్డారు అని అన్నారు.జీవితాంతం పేదల పక్షాన నిరంతరం ఆలోచిస్తూ వారికి అండగా నిలబడ్డారని తెలియజేశారు.రంగా ఆశయాలను, ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి,మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ జిట్టా ప్రమీల రాణి,జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షులు గొట్టిపాటి శ్రీ కృష్ణ, జనసేన పార్టీ నాయకులు కారుమూరి అంజనేష్ నాయుడు,గిరిజ రాణి, జనసేన కార్యకర్తలు, రంగా అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు



**చోడవరం పెన్ సత్తా జూలై4:**

స్థానిక అన్నవరం యూత్ నాయకులు ఘనంగా వంగవీటి మోహన రంగా 78వ జయంతి వేడుకలు నిర్వహించారు. శుక్రవారం చోడవరం పంచాయతీ పరిధిలో గల అన్నవరం వద్ద ఉన్న వంగవీటి మోహనరంగా విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుల్లేటి వెంకటేష్ మాట్లాడుతూ.... వంగవీటి మోహన్ రంగ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

# భారత్ కు డెడ్ లైన్ ప్రకటించిన ట్రంప్

**అమెరికా :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ లపై మరోసారి తన వైఖరేమిటో వెల్లడించారు. టారిఫ్ పై గతంలో తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. త్వరలోనే కొత్త టారిఫ్ అమలు లోకి రాబోతోందనీ తెలిపారు. అనేక దేశాల పై కొత్తగా వడ్డించిన అదనపు వడ్డింపులకు డెడ్ లైన్ విధించారు.



వాణిజ్య భాగస్వామ్య దేశాలన్నీ కూడా ఆగస్టు 1 వ తేదీ నుంచి కొత్త టారిఫ్ ను చెల్లించాల్సి ఉంటుందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా దేశాలన్నింటికీ లేఖలు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 9 వ తేదీ నాటికి లేఖల పంపిణీ పూర్తవుతుందని, ఆగస్టు 1 వ తేదీ నుంచి కొత్త టారిఫ్ అమలు లోకి వస్తుందని అన్నారు. శుక్రవారం నాడు 10 నుంచి 12 దేశాలకు టారిఫ్ లేఖలు పంపిస్తామని ట్రంప్ తెలిపారు. మిగిలివి- ఈ నెల 9 వ తేదీ నాటికి పంపిస్తామని, తమ దేశ వాణిజ్య, విదేశాంగ మంత్రిత్వ శాఖలు దీని పై కసరత్తు పూర్తి చేసినట్లు చెప్పారు. తమతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడానికి ఇది మొదటి గడువుగా అభివర్ణించారు. అమెరికా విధించే కొత్త టారిఫ్ మెజారిటీ దేశాలకు 10 నుండి 20 శాతం వరకు ఉంటోంది. మరి కొన్ని దేశాలకు చాలా అధికంగా అంటే 60 లేదా 70 శాతం వరకు ఉండబోతోంది. ఈ ఏడాది ఏప్రిల్ లో ట్రంప్ ప్రకటించిన 10 శాతం బేస్ లైన్ నుండి గరిష్టంగా 50 శాతానికి మించి ఈ సుంకాలు ఉండబోతోన్నాయి.ఏఏ దేశాలకు ఎంత మేర టారిఫ్ ఉండబోతోంది?, ఏఏ వస్తువుల పై అవి వర్తిస్తాయి? అనేది ఇంకా తేలాల్సి ఉంది. ఈ విషయం పై డొనాల్డ్ ట్రంప్ ఎలాంటి అధికారిక ప్రకటనా చేయలేదు. దీని పై వాణిజ్య మంత్రిత్వ శాఖ కసరత్తు పూర్తి చేస్తోందని అన్నారు. ఈ నెల 9 వ తేదీ తరువాత అంటే- లేఖల పంపిణీ పూర్తయిన తరువాత దీని పై ఓ స్పష్టత వస్తుందని వివరించారు. జూలై 9 వ తేదీ గడువు లోగా అమెరికాతో ఒప్పందాలు కుదుర్చుకోని దేశాల పై సుంకాలు గరిష్ఠంగా విధించే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయాన్ని ముందు నుంచీ ట్రంప్ చెబుతూనే వస్తోన్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 2 వ తేదీన రెసిప్రోకల్ టారిఫ్ ను ప్రకటించిన ట్రంప్ వాటిని అమలు చేయడానికి 90 రోజుల గడువు ఇచ్చారు. ఈ గడువు ఈ నెల 9 వ తేదీ నాటికి ముగియబోతోంది. ఇప్పటివరకు- ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ యూకే, వియత్నాంలతో ఒప్పందాలను కుదుర్చుకుంది. భారత్ తో కూడా వాణిజ్య ఒప్పందం కుదరవచ్చని ట్రంప్ గతంలో ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే 48 గంటల్లో భారత్-అమెరికా మధ్య ఒక మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# గిరిజన హక్కుల కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి

## విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజుకు ఘన నివాళి.

## కేడీపేటలో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వేడుకలు.





అనకాపల్లి, పెన్ సత్తా, జూలై 04: గిరిజన హక్కుల కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి అల్లూరి అని, ఆయన త్యాగాలను పాలకులుగా తాము ఆదర్శంగా తీసుకోవాలని, అల్లూరి జీవితం లోని ప్రధాన అంశాలను ఆచరించాలని కందుల దుర్గేష్, పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖా మంత్రి పిలుపునిచ్చారు . అల్లూరి సీతారామరాజు 128 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గొలుగొండ మండలం, కేడీపేట లోని అల్లూరి పార్కులో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా అధికారిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల శాఖామాత్యులు కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో ఆబ్కారీ, మైనింగ్ శాఖామాత్యులు జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఆంధ్రప్రదేశ్ శాసనసభాధిపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతబాబు, సాంస్కృతిక వ్యవహారాల శాఖ డైరెక్టర్ మల్లికార్జున రావు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా, స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, మల్లుదొర స్మారక సమాధులకు అతిథులు పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. సభా వేదికకు చేరుకున్న అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా పర్యాటక శాఖామాత్యులు కందుల దుర్గేష్ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం ప్రాణాలర్పించిన, మహోన్నత వ్యక్తి అల్లూరి అని, ఆయన త్యాగాలను పాలకులుగా తాము ఆదర్శంగా తీసుకోవాలని, అల్లూరి జీవితం లోని ప్రధాన అంశాలను ఆచరించాలని అన్నారు. ఆయన అసువులు బాసిన ప్రాంతాన్ని స్మారకంగా తీర్చిదిద్దుతామని, జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలను కలుపుతూ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, అల్లూరి మన గుండెల్లో ధైర్యాన్ని నింపిన మహోన్నత వ్యక్తి అని, ఆయన సమాధులకు నివాళులర్పించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. యువత అల్లూరిని స్ఫూర్తిగా తీసుకోవాలని, అల్లూరి పార్కు అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని కోరారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, అల్లూరి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అల్లూరి పార్కును నిత్యం పర్యాటకులు సందర్శించే విధంగా అభివృద్ధి చేయాలని, దాతల సహకారంతో పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ పార్కు అభివృద్ధికి నిధులు కేటాయించిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, అల్లూరి తెలుగు బిడ్డగా పుట్టడం మనకు పూర్వ జన్మ సుకృతమని, ఆయన పేరు వింటేనే ఉద్యమ స్ఫూర్తి గుర్తుకొస్తుందని అన్నారు. గిరిజనుల స్వేచ్ఛ కోసం చిన్నతనంలోనే ప్రాణాలర్పించిన అల్లూరి స్ఫూర్తిని వచ్చే తరానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. పార్కు అభివృద్ధికి తన స్వంత నిధుల నుంచి రూ. 5 లక్షలు అందజేస్తున్నట్లు ప్రకటించారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ మాట్లాడుతూ, అల్లూరి పార్కు అభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ. 30 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. తన స్నేహితుల సహకారంతో మరికొన్ని నిధులు సమీకరిస్తామని, అవసరమైతే వచ్చే ఏడాది మరిన్ని నిధులు కేటాయిస్తామని అన్నారు. విజయనగరం లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ, అల్లూరి పార్కు అభివృద్ధికి తన వంతుగా రూ. 10 లక్షలు కేటాయించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అల్లూరి పోరాటం యువతీ, యువకులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ, బ్రిటిష్ అధికారుల పై పోరాడిన అల్లూరి మహోన్నత వ్యక్తి అని, ఆయన స్ఫూర్తి తోనే ముఖ్యమంత్రి పేదల సంక్షేమానికి పీ 4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. మార్గదర్శి-బంగారు కుటుంబం కార్యక్రమం ద్వారా పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, అల్లూరి నడయాడిన ప్రాంతంలో విధులు నిర్వహించడం గర్వకారణమని, నేరాల అదుపునకు పోలీసులతో ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా, వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల విజేతలకు, అలాగే మాజీ ఎమ్మెల్యే ఎం.వి.వి. సత్యనారాయణ కుమారుడు నిర్వహించిన క్రికెట్ పోటీలలో ప్రథమ, ద్వితీయ విజేతలకు వరుసగా రూ. 50,000, రూ. 30,000 నగదు బహుమతులు అందజేశారు. అల్లూరి పార్కులో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న చిరు ఉద్యోగులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు నూతన వస్త్రాలను అందజేసి వారి సేవలను ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో గొలుగొండ ప్రాంతం, నర్సీపట్నం ప్రాంతాల నుంచి ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

### గోవాడ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకువస్తా.... ఎండి

చోడవరం పెన్ సత్తా జూలై4:



మండలంలోని గోవాడ గ్రామంలో మన్యం వీరుడు, ఆదర్శప్రాయుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చోడవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అల్లూరి సీతారామరాజు సేవా సంఘం అధ్యక్షులు ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. చోడవరం చక్కెర కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ డి.వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గజ మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఫ్యాక్టరీ ఎండి వెంకటేశ్వరరావు, సంఘం ప్రెసిడెంట్ ఏడువాక సత్యారావు పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఎండి మాట్లాడుతూ.... ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకురావడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం బదిలీ అయిన గోవాడ సచివాలయం కార్యదర్శి దుర్గాప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బీరా సత్యారావు, గొల్లవిల్లి శ్రీనివాసరావు, శరకాన శన్నిబాబు, మజ్జి ఆనంద్, ఏడువాక రాము, అల్లూరి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ జ్యోతి అల్లూరికి జిల్లా పోలీసు-శాఖ ఘన నివాళి

విజయనగరం పెన్ సత్తా జులై 04:

విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై,అల్లూరి సీతారామ రాజు చిత్ర పటానికి పూల మాలలు వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కేవలం సాయుధ పోరాటతోనే సిద్ధిస్తుందని విశ్వసించి, స్వాతంత్ర్య సాధన కోసం అల్లూరి సీతారామరాజు విప్లవ పంధాను ఎన్నుకున్నారన్నారు. మన్యంలో బ్రిటీషు వారి దోపిడీని ఎదుర్కొని, గిరిజనులకు అండగా నిలిచి, వారిని ఎంతగానో చైతన్యపర్చారన్నారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం బ్రిటీష్ సామ్రాజ్యమనే మహాశక్తిని ఆయన ఢీ కొన్నారన్నారు. భారత దేశానికికి స్వాతంత్ర్యం సాధించేందుకు, బ్రిటీషు వారితో అలుపెరగని పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు చిన్నవయస్సు లోనే బ్రిటీషువారి తూటాలకు నేలకొరిగాడన్నారు. అల్లూరి సీతారామ రాజు నేడు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ, పట్టుదల మనందరికి ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి ఎస్పీ పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఎఆర్ డిఎస్పీ వై.రవీంద్రా రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐలు ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఆర్ ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాస రావు, ఆఫీసు పర్యవేక్షకులు టి.రామకృష్ణ, వెంకటలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పూల మాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.






## శ్రీకృష్ణ అవతారంలో జగన్నాథస్వామి

చోడవరం పెన్ సత్తా జూలై4: స్థానిక శ్రీకేశవ స్వామి ఆలయం ప్రాంగణం ఉపాలయంలో కొలువై ఉన్న శ్రీజగన్నాథస్వామి శుక్రవారం శ్రీకృష్ణ అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు శ్రీబలబద్ర సుభద్ర సమేత శ్రీజగన్నాథ స్వామిని విశేషంగా అలంకరించి పాలాభిషేకం పంచామృతాభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక పూజలు జరగా భారీగా భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో శ్రీవారి సేవకులు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు, మళ్ల రామకృష్ణ, కొమోజు తాతాజీ, మోసూరు మహాలక్ష్మి నాయుడు, లోకేష్, శశి పలువురు నాయకులు, భారీగా భక్తులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ నుంచి మైక్రోసాఫ్ట్ తెగదెంపులు




**పాకిస్తాన్ :** టెక్ జెయింట్ మైక్రోసాఫ్ట్ సంచలన నిర్ణయాన్ని తీసుకుంది, పాకిస్తాన్ తో తెగదెంపులు చేసుకుంది. ఆ దేశంలో గల తన కార్యాలయాలన్నింటినీ మూసివేసింది. కార్యకలాపాలను నిలిపివేసింది. పాకిస్తాన్ నుంచి మైక్రోసాఫ్ట్ పూర్తిగా వైదొలగింది. ఇది- పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ మరింత కుదేల్ కావడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్త మౌతున్నాయి. పాకిస్తాన్ నుంచి మైక్రోసాఫ్ట్ వైదొలగినట్లు సియాటెల్ టైమ్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. దీనికి గల కారణాల పై తన అంచనాలను వెల్లడించింది. పాకిస్తాన్ లో ఆర్థికంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని, అక్కడ స్వేచ్ఛగా వ్యాపార కార్యకలాపాలను నిర్వహించ గలమనే విశ్వాసం విదేశీ పెట్టుబడిదారుల్లో సన్నగిల్లిందని పేర్కొంది. 2000 లో తొలిసారిగా పాకిస్తాన్ లో పెట్టుబడులు పెట్టింది మైక్రోసాఫ్ట్. లాహోర్, కరాచీ వంటి నగరాల్లో తన కార్యాలయాలను నెలకొల్పింది. సాఫ్ట్ వేర్ ఎగుమతులకు ఒక ఊపు తీసుకొచ్చింది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చడంలో కీలకంగా వ్యవహరించ గలిగింది. స్థానికులకు ఉద్యోగులనూ కల్పించగలిగింది. పాకిస్తాన్ లో నెలకొన్న అనిశ్చిత రాజకీయ, ఆర్థిక పరిస్థితుల వల్ల అక్కడి వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం భారీగా తగ్గింది. ముఖ్యంగా తక్కువ ధరల్లో లభించే ఉత్పత్తుల పై వినియోగదారులు దృష్టి సారించారు. ఓ మోస్తరు ఖరీదైన వస్తువులను కొనుగోలు చేయడానికి పాకిస్తానీయులెవరూ ముందుకు రావట్లేదు. ఫలితంగా తన వ్యాపార కార్యకలాపాలన్నింటినీ కూడా నిలిపివేయాలని నిర్ణయించింది. దేశంలో సాఫ్ట్ వేర్ ఉత్పత్తులకు రోజు రోజుకూ డిమాండ్ పడిపోతూ వస్తోండటం, ఆదాయం కంటే ఖర్చులు విపరీతంగా నమోదవుతోండటం, కార్యాలయాలు, పెట్టుబడులు మరింత విస్తరించు కోవడానికి అనుకూలమైన వాతావరణం లేకపోవడం వంటి కారణాలతో మైక్రోసాఫ్ట్ తన కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించుకుంది. మైక్రోసాఫ్ట్ తీసుకున్న ఈ నిర్ణయం పాకిస్తాన్ టెక్ రంగానికి ఎదురుదెబ్బగా భావిస్తోన్నారు. వందల సంఖ్యలో ఉద్యోగులు రోడ్ల మీద పడినట్టయింది. డిజిటల్ రంగం పై దీని ప్రభావం ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. టెక్ ఎకోసిస్టమ్ మొత్తం పై దీని ప్రభావం ఉంటుందని, ఆర్థిక వ్యవస్థ మరింత ఒడిదుడుకులను ఎదుర్కొంటుందని చెబుతున్నారు.

# భారత స్టాక్ మార్కెట్ లో మరో భారీ కుంభకోణం

## జేన్ స్ట్రీట్ పై సెబీ కఠిన చర్యలు




ముంబై జులై 04: 1992 లో హర్షద్ మెహతా స్కాం భారత స్టాక్ మార్కెట్ ను షేక్ చేసిన చేసిన తర్వాత, ఇటీవల మరో పెద్ద కుంభ కోణం వెలుగు లోకి వచ్చింది. అప్పుడు ఐదు వేల కోట్లు కాగా, ఈసారి మాత్రం రూ.36 వేల కోట్లకు పైగా స్కాం (సెబీ జేన్ స్ట్రీట్) జరిగినట్లు తెలుస్తోంది. భారత స్టాక్ మార్కెట్లో 1992 స్కాం గురించి వినే ఉంటారు. అప్పట్లో దాదాపు 5 వేల కోట్లకు పైగా స్కాం జరిగింది. ఈ క్రమంలో తాజాగా భారత స్టాక్ మార్కెట్‌లో మరో స్కాం జరిగినట్లు తెలుస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద క్వాంటిటేటివ్ ట్రేడింగ్ సంస్థల్లో ఒకటైన జేన్ స్ట్రీట్ భారత ఇన్వెస్టర్లను మోసం చేసి మార్కెట్ ను మానిప్యులేషన్ చేసిందని సెబీ ఆరోపించింది. ఆ క్రమంలో రూ. 36,671 కోట్ల భారీ లాభాలను ఆర్జించిందని సెబీ తెలిపింది. దీంతో ఈ సంస్థను ప్రస్తుతం మార్కెట్ నుంచి నిషేధించారు. జేన్ స్ట్రీట్ అనేది 3,000 మందికి పైగా ఉద్యోగులతో, 45 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఒక గ్లోబల్ ట్రేడింగ్ సంస్థ. గత ఏడాది, భారత మార్కెట్‌లో అత్యంత లాభదాయకమైన ఆప్షన్స్ ట్రేడింగ్ వ్యూహాన్ని రూపొందించినట్లు ఈ సంస్థ గురించి వార్తలు వచ్చాయి. కానీ, ఇప్పుడు ఈ సంస్థ పై సెబీ గుర్తించిన అక్రమాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సెబీ దర్యాప్తులో జేన్ స్ట్రీట్ రెండు ప్రధాన వ్యూహాలను ఉపయోగించినట్లు తేలింది. మార్నింగ్ పంప్, ఆఫ్టర్ నూన్ డంప్ వ్యూహం. ఆ క్రమంలో ఉదయం స్టాక్స్, ఫ్యూచర్స్‌ను భారీగా కొనుగోలు చేసి నిఫ్టీ, బ్యాంక్ నిఫ్టీ సూచీలను పెంచేవారు. మధ్యాహ్నం తర్వాత, వాటిని భారీగా విక్రయించేవారు. దీనివల్ల మార్కెట్ బలంగా ఉన్నట్లు సామాన్య ఇన్వెస్టర్లు భావించి పెట్టుబడులు పెట్టేవారు. కానీ చివరకు మార్కెట్ పడిపోవడంతో వారు నష్టపోయేవారు. మరో విధానంలో ఆప్షన్స్ ఎక్స్‌పైరీ రోజుల్లో మానిప్యులేషన్. ఆప్షన్స్ కాంట్రాక్ట్‌ల చివరి రోజున మార్కెట్ ముగిసే సమయంలో భారీ ట్రేడ్‌లు చేసి సూచీలను తమకు అనుకూలంగా మార్చేవారు. దీనివల్ల వారి ఆప్షన్స్ పొజిషన్స్ నుంచి భారీ లాభాలు పొందేవారు. ఈ క్రమంలో జేన్ స్ట్రీట్‌కు సంబంధించిన నాలుగు సంస్థలైన జేఎస్ఐ ఇన్వెస్ట్‌మెంట్స్, జేఎస్ఐ 2 ఇన్వెస్ట్ మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ ఆసియా ట్రేడింగ్ భారత మార్కెట్‌లో ట్రేడింగ్ చేయకుండా నిషేధించబడ్డాయి. వీటి బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బు ఉపసంహరణకు కూడా అనుమతి నిషేధించారు. ఫిబ్రవరిలో సెబీ హెచ్చరించినప్పటికీ, జేన్ స్ట్రీట్ ఈ అక్రమ ట్రేడింగ్‌ను కొనసాగించింది. దీంతో సెబీ చర్యలు తీసుకుంది. జేన్ స్ట్రీట్ ఈ ఆరోపణలను ఖండించినప్పటికీ, ఈ కేసు భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద మానిప్యులేషన్ కేసుల్లో ఒకటిగా నిలుస్తోంది.

# భారత్ ఒలింపిక్ ఆశలు నెరవేరేనా?..




**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్.. ప్రపంచ దేశాలన్నీ ఒక్క చోట చేరే అద్భుతమైన క్రీడా సంగ్రామం! విశ్వక్రీడలకు కనీసం ఒక్కసారైనా ఆతిథ్యమివ్వాలని ఆశించే దేశాలు కోకొల్లలు. అందుకు భారత్ అతీతం కాదు. 2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం భారత్ అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నది. కానీ మన ముందరి కాళ్లకు బంధం పడుతున్నది. ఆతిథ్యమిచ్చేందుకు అన్ని రకాల వనరులున్నా.. కొన్ని కారణాలు మనల్ని వెనుకకు నెట్టివేస్తున్నాయి. ముఖ్యంగా భారత ఒలింపిక్ అసోసియేషన్(ఐవోఏ)లో అంతర్గత విబేధాలు.. డోపింగ్ జాఢ్యం అథ్లెట్లను నీడలా వెంటాడుతుండగా ఒలింపిక్స్‌లో మన ప్రదర్శన నానాటికీ తీసికట్టు అన్నట్లు తయారవుతున్నది. ముఖ్యంగా ఈ మూడు కారణాలు భారత్.. ఒలింపిక్ ఆతిథ్య ఆశలపై తీవ్రంగా ప్రభావం చూపిస్తున్నాయి. స్విట్జర్లాండ్‌లోని లాసానెలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) సమావేశాల్లో ఐవోఏ చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు తెలిసింది. 2036 ఒలింపిక్స్‌కు అహ్మదాబాద్‌ను ప్రధాన నగరంగా పేర్కొన్న భారత్ తరఫున ఐవోఏ అధ్యక్షురాలు పీటీ ఉషతో పాటు గుజరాత్ క్రీడాశాఖ మంత్రి హర్ష్ సంఘ్వి, క్రీడా, ఐవోఏ ఉన్నతాధికారులు ఈ కీలక భేటీలో పాల్గొన్నారు. ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు భారత్‌కు ఉన్న అవకాశాలను ఐవోసీకి వివరించారు. అయితే ఐవోఏ ప్రయత్నాలపై ఐవోసీ ఒక రకంగా నీళ్లు చల్లినట్లు తెలిసింది. ముఖ్యంగా ఐవోఏలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు వెంటనే ముగింపు పలుకాలని స్పష్టం చేసింది. అధ్యక్షురాలు, పాలకవర్గ సభ్యులకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో ఐవోఏ కొనసాగుతున్నది. ఈ కారణంగా ఒలింపిక్ అభివృద్ధి నిధులను ఆపేసిన ఐవోసీ వీటికి ఫుల్‌స్టాప్ పెడితేనే తమ నుంచి ఆర్థిక మద్దతు ఉంటుందని పేర్కొంది. దీనికి తోడు డోపింగ్ భూతం దయ్యంలా వేధిస్తున్నది. ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నా..అథ్లెట్లు డోపింగ్‌లో పట్టుబడుతూనే ఉన్నారు. డోపింగ్ నియంత్రణలో ఐవోఏ తీసుకుంటున్న చర్యలపై ఐవోసీ తీవ్ర అసంతృప్తితో ఉంది. మరీ ముఖ్యంగా అథ్లెటిక్స్‌లో డోపింగ్ కేసుల విషయంలో కెన్యా తర్వాత భారత్ రెండో స్థానంలో కొనసాగుతున్నది. ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే దేశం పతకాల సాధనలో ముందుండాలని ఐవోసీ తెలిపింది. పారిస్ ఒలింపిక్స్‌లో 6 పతకాలతో 71వ స్థానంలో నిలిచిన భారత్ ఇంకా మెరుగుపడాల్సిన అవసరాన్ని ఐవోసీ నొక్కి చెప్పింది. ఇన్ని కారణాల మధ్య విశ్వక్రీడల నిర్వహణ కలను భారత్ సాకారం చేసుకుంటుందా అన్నది ప్రశ్నగానే మిగిలింది.

## ఈడీ విచారణకు హాజరైన నిర్మాత అల్లు అరవింద్

ప్రముఖ టాలీవుడ్ నిర్మాత అల్లు అరవింద్ నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ ఎలక్ట్రానిక్స్ సంస్థకు సంబంధించిన రూ.101 కోట్ల బ్యాంక్ రుణ మోసం కేసులో విచారణకు రావాల్సిందిగా.. అల్లు అరవింద్‌ని ఈడీ ఆదేశించగా.. నేడు విచారణకు హాజరయ్యారు అరవింద్. ఈడీ కార్యాలయానికి హాజరైన అరవింద్‌ను అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. ప్రధానంగా బ్యాంకు లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లపై ఆరా తీశారు. విచారణ ఇంకా పూర్తికాకపోవడంతో, వచ్చే వారం మరోసారి హాజరుకావాలని ఈడీ ఆయనకు సూచించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, రామకృష్ణ ఎలక్ట్రానిక్స్, రామకృష్ణ టెలిట్రానిక్స్ సంస్థలు 2017-19 మధ్య యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.101 కోట్ల రుణం తీసుకుని ఎగవేశాయని ఆరోపణలున్నాయి. ఈ నిధులను సంస్థ యజమానులు సొంత ప్రయోజనాలకు, అక్రమ నగదు బదిలీకి వాడినట్లు ఈడీ గుర్తించింది. సీబీఐ కేసు నమోదు చేయగా, మనీ లాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ దర్యాప్తులో భాగంగా రామకృష్ణ సంస్థతో అల్లు అరవింద్‌కు చెందిన సంస్థల మధ్య అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఈడీ అధికారులు గుర్తించారు. దీనిపై స్పష్టత కోరుతూ అల్లు అరవింద్ కు నోటీసులు జారీ చేశారు.

## బాక్సర్ల జోరు



అస్తానా: వరల్డ్ బాక్సింగ్ కప్ టోర్నీలో భారత బాక్సర్ల అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. మహిళల 80కిలోల సెమీఫైనల్ బౌట్‌లో నూపుర్ 5-0 తేడాతో సెయిమా దుస్తజ్ (టర్కీ)పై అలవోక విజయం సాధించి ఫైనల్ చేరింది. పురుషుల 65కిలోల క్వార్టర్స్ బౌట్‌లో అభినాశ్ జమ్వాల్.. రెనె కమాచో (అమెరికా)పై ఏకపక్ష విజయం సాధించాడు.

సిన్నర్ జోరు.. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్స్‌కు షాక్ వింబుల్డన్‌లో ఇటలీ యువ సంచలనం యానిక్ సిన్నర్ మూడో రౌండ్‌కు ప్రవేశించాడు. గురువారం రాత్రి (భారత కాలమానం ప్రకారం) జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో టాప్ సీడ్ సిన్నర్.. 6-1, 6-1, 6-3తో అలగ్జాండర్ వుకిక్ (ఆస్ట్రేలియా)ను వరుస సెట్లలో మట్టికరిపించాడు.

## మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్స్‌కు షాక్



లండన్: వింబుల్డన్‌లో ఇటలీ యువ సంచలనం యానిక్ సిన్నర్ మూడో రౌండ్‌కు ప్రవేశించాడు. గురువారం రాత్రి (భారత కాలమానం ప్రకారం) జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్‌లో టాప్ సీడ్ సిన్నర్.. 6-1, 6-1, 6-3తో అలగ్జాండర్ వుకిక్ (ఆస్ట్రేలియా)ను వరుస సెట్లలో మట్టికరిపించాడు. ఐదో సీడ్ టేలర్ ఫ్రిట్జ్ (యూఎస్).. 6-4, 6-3, 6-7 (5/7), 6-1తో డేవిడోవిచ్ ఫోకిక (స్పెయిన్)ను చిత్తుచేసి మూడో రౌండ్‌కు ప్రవేశించాడు. 14వ సీడ్ ఆండ్రీ రుబ్లెవ్ (రష్యా).. 7-5, 6-2, 6-3తో అడ్రియన్ (ఫ్రాన్స్)ను ఓడించి మూడో రౌండ్‌కు ప్రవేశించాడు. మహిళల సింగిల్స్‌లో సంచలనాల పర్వం కొనసాగుతున్నది. కోకో గాఫ్, జెస్సిక పెగులా, ఇటలీ అమ్మాయి జాస్మిన్ పాలోని బాటలో ఆరో సీడ్ మాడిసన్ కీస్ (యూఎస్) కూడా రెండో రౌండ్‌కే ఇంటిబాట పట్టింది. మహిళల సింగిల్స్ పోరులో కీస్.. 3-6, 3-6తో లారా సిగ్మండ్ (జర్మనీ) చేతిలో ఓడింది. జపాన్ బామ నవోమి ఒసాకాకు.. 6-3, 6-4, 6-4తో పవ్లుచెంకోవ (రష్యా) షాకిచ్చింది.

## ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో.. వెస్టిండీస్ 169/4




గ్రెనెడా: స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో వెస్టిండీస్ నిలకడగా ఆడుతున్నది. రెండో రోజు 44 ఓవర్లకు ఆ జట్టు 169/4 పరుగులు చేసింది. బ్రాండన్ కింగ్ (75 బ్యాటింగ్) అర్ధ శతకంతో ఆదుకోగా క్యాంప్‌బెల్ (40) రాణించాడు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 286 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ పేసర్ల ధాటికి ఆసీస్ టాపార్డర్ విఫలమవగా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ (63), బ్యూ వెబ్‌స్టర్ (60) కంగారూలను ఆదుకున్నారు. వెస్టిండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్ (4/61) నాలుగు వికెట్లు తీయగా సీల్స్ (2/45)కు రెండు వికెట్లు దక్కాయి.

## మనోజ్ కుమార్‌కు స్వర్ణం..

హైదరాబాద్, జూలై 4: కిర్గిజ్‌స్తాన్ వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక డబ్ల్యూపీసీ ఆసియా పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ జూనియర్ విభాగంలో మాస్టర్ దీటి మనోజ్ కుమార్ బంగారం పతకం గెలుచుకున్నాడు. 197.5 కిలోల డెడ్‌లిఫ్ట్‌తో మనోజ్ సత్తాచాటాడు. మనోజ్ స్వర్ణం నెగ్గడంతో హైదరాబాద్ బోడుప్పల్‌లోని ఎన్ఐఎన్ కాలనీలో నివాసముంటున్న అతడి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## ఆపరేషన్ డ్రీమ్ థియేటర్



'సప్తసాగరాలు దాటి' వంటి హృద్యమైన ప్రేమకథా చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు హేమంత్ రావు. ఆయన రూపొందిస్తున్న తాజా చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. డాలీ ధనుంజయ, శివరాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులు. జె. ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ నిర్మిస్తున్నారు. శుక్రవారం డాలీ ధనుంజయ్ న్యూలుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'పుష్ప' సిరీస్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన డాలీ ధనుంజయ్..'666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'లో విభిన్నమైన పాత్రను పోషిస్తున్నారని, ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. కన్నడ, తెలుగు భాషల్లో ఈ చిత్రాన్ని ఏకకాలంలో విడుదల చేయబోతున్నారు.



## వీరమల్లు వీర విహారం



పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' థియేట్రికల్ ట్రైలర్ గురువారం విడుదలైన విషయం తెలిసిందే. విడుదలైన క్షణం నుంచి అభిమానులు, ప్రేక్షకులు ఈ ట్రైలర్‌కు బ్రహ్మరథం పడుతున్నారని మేకర్స్ తెలిపారు. 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, అత్యధిక వ్యూస్ సాధించిన తెలుగు ట్రైలర్‌గా 'హరిహర వీరమల్లు' ట్రైలర్ రికార్డును నెలకొల్పిందని, అన్ని భాషల్లో కలిపి దాదాపు 62 మిలియన్ల వ్యూస్ సాధించిందని శుక్రవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ, ఎం.ఎం.కీరవాణి నేపథ్య సంగీతం, జ్ఞానశేఖర్, మనోజ్ పరమహంసల విజువల్స్, సాయిమాధవ్ బుర్రా శక్తివంతమైన సంభాషణలు, అన్నింటినీ మించి ట్రైలర్‌లో పవన్‌కల్యాణ్ అభినయం.. ఇవన్నీ ఆడియన్స్‌ని మంత్రముగ్ధుల్ని చేశాయని నిర్మాత ఎ.దయాకర్‌రావు అభిప్రాయపడ్డారు. రాజ కుటుంబీకురాలిగా నిధి అగర్వాల్, ఔరంగజేబుగా బాబీ డియోల్ స్క్రీన్ ప్రెజెన్స్ ట్రైలర్‌కు నిండుతనాన్ని తెచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రంలో అనుపమ్‌ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సమర్పణ: ఎ.ఎం.రత్నం

## మిస్టీరియస్ థ్రిల్లర్



అలనాటి మహానటుడు 'రక్తకన్నీరు' నాగభూషణం మనవడు అబిద్‌భూషణ్ హీరోగా పరిచయం అవుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'మిస్టీరియస్'. 'బిగ్‌బాస్'ఫేం రోహిత్ సహాని కథానాయిక. మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో ఉషా, శివాని కలిసి నిర్మించిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే సస్పెన్స్ థ్రిల్లర్ ఇదని దర్శకుడు మహి తెలిపారు. రాజీ పడకుండా ఈ సినిమాను నిర్మించామని, భవిష్యత్తులో మరిన్ని మంచి సినిమాలు నిర్మిస్తామని నిర్మాతలు చెప్పారు. ఇంకా చిత్ర యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు. రియా కపూర్, మేఘనా రాజపుత్, బలరాజ్ వాడి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి కెమెరా, ఎడిటింగ్: పరవస్తు దేవేంద్ర సూరి.

## ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ

బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మనీలాండరింగ్ కేసులో తనపై దాఖలైన ఎఫ్ఐఆర్, ఈడీ ఛార్జిషీట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో జాక్వెలిన్ క్రిమినల్ విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ కేసుపై ఈడీ తరపు న్యాయవాది తమ వాదనలు వినిపిస్తూ, ప్రత్యేక కోర్టు ఇప్పటికే ఛార్జిషీటును విచారణకు స్వీకరించిందని, ప్రాథమికంగా ఈ కేసులో నేరం జరిగిందని నిర్ధారించిందని కోర్టుకు తెలిపారు. ట్రయల్ కోర్టు ఇచ్చిన ఈ ఉత్తర్వులను జాక్వెలిన్ సవాలు చేయలేదని, కాబట్టి ఆమె పిటిషన్ విచారణకు అర్హం కాదని ఈడీ పేర్కొంది.సుకేష్ చంద్రశేఖర్‌తో సంబంధం ఉన్న రూ. 200 కోట్ల మనీలాండరింగ్ కేసులో జాక్వెలిన్ ఫెర్నాండెజ్ నిందితురాలిగా ఉంది. రాన్ బాక్సీ మాజీ ప్రమోటర్ల భార్యల నుంచి సుకేష్ చంద్రశేఖర్ మోసపూరితంగా రూ. 200 కోట్లు వసూలు చేశాడన్న ఆరోపణలపై ప్రస్తుతం జైలులో ఉన్నాడు. ఈ అక్రమ సొమ్మును హవాలా మార్గాల ద్వారా తరలించి, షెల్ కంపెనీలలో పెట్టుబడులు పెట్టేందుకు సుకేష్, అతని భార్య లీనా పౌలోస్ ప్రయత్నించారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసు విచారణ కొనసాగుతుంది.

## బ్రహ్మగిరిలో నిధుల వేట

'తండేల్'తో కెరీర్‌లో తొలిసారి వందకోట్ల క్లబ్‌లో చేరారు నాగచైతన్య. ఈ విజయం ఇచ్చిన ఉత్సాహంతో



తన తాజా చిత్రంపై చైతూ మరింత శ్రద్ధ తీసుకుంటున్నారు. భారతీయ మూలాలు, ఫాంటసీ అంశాలు కలబోసిన కథాంశంతో ట్రెజర్ హంట్ నేపథ్య మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. 'ఎన్‌సీ24' వర్కింగ్ టైటిల్. ఇప్పటికే ఈ సినిమా మొదటి షెడ్యూల్ పూర్తయింది. హైదరాబాద్‌లో వేసిన బ్రహ్మగిరి గుహ తాలూకు భారీ సెట్‌లో కీలక ఘట్టాలను తెరకెక్కించారు. శుక్రవారం హైదరాబాద్‌లోనే రెండో షెడ్యూల్‌ను మొదలుపెట్టారు. నెలరోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో చిత్ర ప్రధాన తారాగణం పాల్గొంటారని మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మిస్తున్న చిత్రమిదని, త్వరలో టైటిల్ వెల్లడిస్తామని దర్శకుడు పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, నిర్మాతలు: బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్.బి, దర్శకత్వం: కార్తీక్ దండు.

## ఆ సినిమా నాకెంతో ప్రత్యేకం

హాలీవుడ్‌లో సెటిల్ అయిన ప్రియాంక చోప్రా.. భారతీయ సినిమాలు అరాకొరా మాత్రమే చేస్తున్నది. ఎస్.ఎస్.రాజమౌళి, మహేష్‌బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న ఎస్ఎస్ఎంబీ29', హృతిక్‌రోషన్ దర్శకత్వంలో రూపొందనున్న 'క్రిష్ 4'.. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ఇండియన్ మూవీస్ ఈ రెండే. ముఖ్యంగా రాజమౌళి సినిమాలో నటిస్తుండటంతో ఆమెకు సంబంధించిన ఏ వార్త అయినా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయిపోతున్నది. రీసెంట్‌గా ఓ ఆంగ్ల పత్రికకు ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూని మహేష్ అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. తాను ఓ ప్రెస్టేజియస్ ఇండియన్ మూవీలో నటిస్తున్నట్లు, ఆ ప్రాజెక్ట్ కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్టు ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపారు. 'నేను ఇండియాను, హిందీ సినిమాలను మిస్ అవుతున్నాను. ఈ ఏడాది ఒక భారతీయ సినిమాకు సైన్ చేశాను. ఆ సినిమా నాకెంతో ప్రత్యేకం.' అని ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు ప్రియాంక. మణిరత్నం 'బొంబాయి' సినిమాను ఆమె గుర్తుచేసుకుంటూ 'నేను సినీనటినే కానీ, సినిమాలు చూస్తూ పెరిగిన నటిని కాదు. జీవితంలో చాలా తక్కువ సినిమాలు చూశా. మా నాన్నకు సంగీతం అంటే ఇష్టం. అందుకే ఇంట్లో ఎప్పుడూ ఏదోఒక సంగీతం వినిపిస్తూవుండేది. నాకు 13ఏండ్ల వయసులో ముంబయిలోని ఓ థియేటర్‌లో మణిరత్నం 'బొంబాయి' సినిమా చూశాను. ఊహ తెలిశాక నేను చూసిన తొలి సినిమా అదే. ఆ అనుభవం జీవితంలో మరిచిపోలేను. ఇప్పటికీ 'బొంబాయి' సినిమా చూస్తే ఏదో తెలిని ఫీలింగ్.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియాంక.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com